నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
గురువారం | 22 మే 2025
పేజీలు 8





# ఐయామ్ బిజీ... చూద్దాం చేద్దాం...



- ప్రజా సమస్యలు పట్టని అధికారులు
- ఎల్లప్పుడూ నిర్లక్ష్య సమాధానం 'ఇప్పుడు బిజీ సార్ చూస్తాం'
- ప్రశ్నిస్తే మధ్యలోనే కాల్ కట్
- రోజులు గడుస్తున్నా సమస్యలపై చర్యలు శూన్యం
- విద్యుత్, నీటి సరఫరా, డ్రయినేజీ, హెల్త్, రెవెన్యూ శాఖలపై ఫిర్యాదులకు స్పందన కరువు
- గ్రామీణ ప్రాంతాల్లో అధికారుల ఫోన్ నెంబర్లు పనిచేయని స్థితి
- స్విచ్ ఆఫ్ స్థితిలో ఎక్కువ మంది అధికారుల నెంబర్లు
- సమస్యను చెప్పే అవకాశం లేక నిత్య సమస్యలతో అవస్థలు పడుతున్న ప్రజలు

**వీరబల్లి, మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ప్రజలు ఫోన్ చేయడంతో కనీసం స్పందించకపోవడం, మధ్యలోనే కాల్‌కట్ చేయడం, నిర్లక్ష్యంగా మాట్లాడటం అధికారుల తీరును ప్రశ్నార్ధకంగా మారుస్తోంది. బాధితులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. పదవులు ఉన్నంత మాత్రాన ప్రజలకు అందుబాటులో ఉండకపోయినా చెల్లుతుందనుకుంటున్నారా? అని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజలు రోజువారీ సమస్యలపై ఫోన్ చేస్తే అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఫోన్ కట్ చేస్తున్నారు. జిల్లాలో వివిధ శాఖల అధికారుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవ అంటే కేవలం పదవి చేపట్టడమే కాదు, ప్రజల సమస్యలను వినడం, వాటికి పరిష్కారం చూపడమూ బాధ్యత. కానీ జిల్లాలో పలు విభాగాలకు చెందిన అధికారుల స్పందనపై ప్రజలు తీవ్ర ఆసంతృప్తితో ఉన్నారు. అధికారులు ఫోన్ ఎత్తినా నిర్లక్ష్యంగా మాట్లాడి, సరైన సమాచారం ఇవ్వకుండా మధ్యలోనే కాల్ కట్ చేస్తున్న ఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి.

**అధికారులకు ఫోన్ చేసినా ఎత్తని వైనం**

తాగునీటి సరఫరా లోపం, రోడ్ల సమస్యలు, వైద్యం అందక ఇబ్బందులు, పింఛన్ల ఆలస్యం, విద్యుత్, ప్రభుత్వ సేవల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి సమస్యలు ఎదురవుతున్న ప్రజలు సంబంధిత అధికారులను సంప్రదించడానికి ప్రయత్నించినా, ఫలితం ఉండడం లేదు. కొందరు అధికారులు అయితే ప్రజల మాటలు పట్టించుకోక ముందే ఫోన్ కట్‌చేయడం పరిపాటిగా మారిపోయింది. ఇలాంటి తీరుతో ప్రజలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

**జిల్లాలో ప్రజా సమస్యలు, అధికారుల స్పందనలో నిర్లక్ష్యం...**

ప్రజాసేవ అంటే కేవలం కుర్చీలో కూర్చొని సంతకాలు చేయడం కాదు. ప్రజల సమస్యలు విన్నప్పుడు స్పందించడం, వాటికి పరిష్కారం చూపడం అధికారుల ప్రాథమిక బాధ్యత. జిల్లాలో ప్రజలు పలు సమస్యలపై అధికారుల ఆఫీసు లకు వస్తే పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లా, పట్టణ, మండల కార్యాలయాల్లో సమయానికి సంబంధిత అధికారులు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక జిల్లా కేంద్ర కార్యాలయాల్లో మాత్రం అధికారులు ఎప్పుడూ చూసిన వారి సీట్లలలో కనిపించరు. అధికారి గురించి వాకబు చేస్తే ఫీల్డ్ విజిట్కు వెళ్లారనే సమాధానం చెబుతారు. ఇది నిత్యకృత్యంగా కలెక్టరేట్ లో నెలకొంది. ఒకవేళ అక్కడి నుండి ఫోన్ చేస్తే ఎత్తని ఘటనా, ఎత్తినా నిర్లక్ష్యంగా మిగతా 2లో

## అభివృద్ధే కూటమి లక్ష్యం...

**-పట్టణాలతో సమానంగా గ్రామాలను అభివృద్ధి చేస్తాం..**

**-సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి**

**నందలూరు,మేజర్ న్యూస్:** బుధవారం రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం మదన మోహన పురం నందు తెలుగు తమ్ముళ్లతో కలిసి సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు భూమిపూజ చేశారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం మిగతా 2లో



## మాతమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి

**- చమర్తికి మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు**

**- నాయిని వారిపల్లె నందు నీటి బోరును ప్రారంభించిన చమర్తి**

**వీరబల్లి ,మేజర్ న్యూస్:** బుధవారం వీరబల్లి మండలం తాటిగుంటపల్లి గ్రామపంచాయతీ నందు మాతమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్‌రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయనవారిపల్లెకు చేరుకున్న చమర్తికి గ్రామ మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.అలాగే గ్రామస్తులు దుశ్యాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా నీటి ఎద్దడి ఉండడంతో గ్రామస్తులు చమర్తి దృష్టికి తీసుకురావడం తో ఆయన సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వం తరపున శాంక్షన్ చేయగా నేడు త్రాగినీటి బోరును ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వీరబల్లి మండలం ప్రతి గ్రామం నందు ఎక్కడ నీటిఎద్దడిఉన్న కూటమి ప్రభుత్వంలో త్రాగునీరు, సిమెంట్ రోడ్లు, ఇండ్లు, లాంటి మౌలిక వసతులలాంటి అభివృద్ధి పనులు చేయడం మిగతా 2లో



# నేడు జరిగే మినీ మహానాడును జయప్రదం చేయండి

## - టిడిపి శ్రేణులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పండగ మహానాడు వేడుకలకు సన్నాహక మినీ మహానాడు వేడుకలను గురువారం మదనపల్లి పట్టణంలో ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో మదనపల్లి నియోజకవర్గంలోని తెలుగుదేశం కుటుంబ సభ్యులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు నందమూరి,నారా అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా బుధవారం ఒక ప్రకటనలో కోరారు.తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అతి పెద్దగా నిర్వహించుకునే పండుగ కడపలో నిర్వహిస్తున్న నేపథ్యంలో మహానాడును విజయవంతం చేసేందుకు మదనపల్లి నియోజకవర్గం నుండి పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు,తరలి వెళ్లేందుకు రేపు జరిగే మినీ మహానాడు వేడుకలలో చర్చించుకోవడానికి ప్రతి ఒక్కరు తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ఐయామ్ బిజీ,,చూద్దాం చేద్దాం...

**(మొదటి పేజీ తరువాయి)**మాట్లాడి కాల్ కట్ చేసే తీరు ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురిచేస్తోంది.

**ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్య ధోరణి**

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నిర్లక్ష్య ధోరణి పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పలు విభాగాలకు చెందిన అధికారులు ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలు చెప్పాలన్నా, సలహాలు తీసుకోవాలన్నా అందుబాటులో ఉండడం లేదు. ఈ పరిస్థితి ముఖ్యంగా రెవెన్యూ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, విద్యుత్, జలవనరులు వంటి విభాగాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో అధికారులను ఫోన్ చేయాల్సి వస్తే... ఇప్పుడు టైమ్ లేదు', 'మీ పని నాకు కాదు', 'ఇంకో రోజు రండి' వంటి మాటలతో స్పందించడం చూస్తే, ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతే లేని వ్యక్తుల మాదిరిగా వ్యవహరిస్తున్నట్లే కనిపిస్తోంది. కొంతమంది అధికారులు మాత్రం తమ మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడం, లేకపోతే సమయం లేదు', 'ఇప్పుడు కష్టం', 'రేపు మాట్లాడండి' అంటూ సమాధానాలతో ప్రజల్లో నెగెటివ్ ఫీడ్బ్యాక్ ను పెంచుతున్నారు. ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు,

**ప్రజల పట్ల నిర్లక్ష్యం... నాయకుల ఫోను మాత్రం వెంటనే స్పందన!**

ప్రజలకు సేవ చేయడానికే ప్రభుత్వం ఉద్యోగాలను కల్పిస్తోంది. కానీ కొంతమంది అధికారులు తమ బాధ్యతను మరచిపోయి, ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుండటం తీవ్రంగా గమనించాల్సిన విషయం. అదే ఫోన్ నెంబర్కు ఓ ప్రజాప్రతినిధి లేదా రాజకీయ నాయకుడి కాల్ వస్తే మాత్రం వెంటనే ఫోన్ ఎత్తి సలాములతో మాట్లాడతారంటే ఇది ఏ స్థాయికి చేరిందో చెప్పకనే చెప్పినట్లే. ఓవైపు ప్రజాస్వామ్యం అంటే ప్రజలే ముఖ్యులు అని ప్రచారం చేస్తూ, మరోవైపు ప్రజల మాటను పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండేలా, ఫిర్యాదులకు సమాధానమిచ్చేలా శాఖలవారీగా అధికారుల బాధ్యతను స్పష్టపరచాలని, వారిపై పర్యవేక్షణపెంచాలని ప్రజలుడిమాండ్ చేస్తున్నారు.

# కోళ్ల బైలు-1 గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సస్పెండ్

## -విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు....

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, మేజర్ న్యూస్:** మదనపల్లి మండలం కోళ్ల బైలు-1 గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు, లంచం తీసుకొని మోసం చేసినందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ను సస్పెండ్ చేశారు. మదనపల్లి మండలం కోళ్ల బైలు-1 గ్రామపంచాయతీ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా (గతంలో వాల్మీకిపురం మండలం కుర్ప్రర్తి సచివాలయంలో పనిచేసిన) పని చేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు, వాల్మీకిపురం మండలం కుర్ప్రర్తి గ్రామానికి చెందిన రెడ్డప్ప మరియు హరీష్ లకు ప్రధానమంత్రి యోజన పథకం కింద 06 లక్షల రుణం మంజూరు చేయిస్తానని, 30 వేల రూపాయలను వారిద్దరి దగ్గర నుండి తీసుకొని, 49 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా వారి దగ్గర నుండి తీసుకొని ఫేక్ ఐడి కార్డులను మరియు నకిలీ రుణ మంజూరు లేఖలను చూపించి వారిని మోసం చేసినట్లుగా ఏప్రిల్ 28న జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో రెడ్డప్ప మరియు హరీష్ లు జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెంటనే స్పందించి వారు పెట్టుకున్న అర్జీ పై పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని మదనపల్లి ఎంపీడీవోను ఆదేశించారు. రెడ్డప్ప మరియు హరీష్ లు అర్జీలో పేర్కొన్న విధంగా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ మోసం చేసినట్లుగా నిర్ధారణ చేస్తూ మదనపల్లి ఎంపీడీవో ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. మదనపల్లె మండల ఎంపీడీవోను తగిన చర్యలు తీసుకొని నివేదికను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సదరు ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్ లో సస్పెన్షన్ ను నమోదు చేయాలని మదనపల్లి మండల సహాయ సాంఘిక సంక్షేమ అధికారిని ఆదేశించారు. ముందస్తు అనుమతి లేనిదే డి.ద్వారకనాథ్ నాయుడు, గ్రామాన్ని విడిచి వెళ్లరాదని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# అభివృద్ధే కూటమి లక్ష్యం...



**(మొదటి పేజీ తరువాయి)** పలికి వారికి దుశ్యాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మరియు మహిళలు పాల్గొనడం జరిగినది.

# వడ్డీ కిల్లర్స్ పై కఠిన చర్యలు తీసుకోండి

## -అప్పు తీర్చినా కూడా వేధింపులు

## - డీఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు

**మదనపల్లె, మేజర్ న్యూస్:**వడ్డీ కిల్లర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు మదనపల్లి డి యస్ పి ని కోరారు.మదనపల్లె పట్టణానికి అయిన సుజాత, పద్మప్రియ రెడ్డి,గౌరీ,నలిని, లావణ్య, నాగవేణి, నాగరత్న,సునీల్ లు అధిక వడ్డీకి అప్పు చేసి తిరిగి చెల్లించినా కూడా మా పైనే దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ మా పరువుకి భంగం కలిగిస్తున్నారని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారస్తులైన ఏకాంబర రెడ్డి, నాగిరెడ్డి, అనురాధ,కుసుమ, భారతి, సుగుణ, సునీత, సరస్వతి, మల్లికార్జున, ఖాదరవల్లి లు వీరి దగ్గర నుండి మేము 100కు 35 రూపాయల వడ్డీతో అప్పు చేయడం జరిగింది. కాగా తిరిగి వారి అప్పును మేము చెల్లించిన కూడా మేము రాసి ఇచ్చినటువంటి బాండ్లు చెక్కులు మాకు తిరిగి ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారు. సమాజంలో మాపై అసభ్యకరంగా దుర్భాషలాడుతూ మా పరువును తీస్తున్నారు. సోషల్ మీడియాలో మా ఫోటోలను జత చేసి ఇష్టారాజ్యంగా దుర్భాషలాడి ఫేస్బుక్లో, యు ట్యూబ్ లలో షేర్ చేస్తున్నారు. దీంతో సదరు వ్యక్తులైన అధిక వడ్డీ వ్యాపారస్తులపై డిఎస్పి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన డిఎస్పి కేసు నమోదు చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కోర్టుకు వెళ్లి తమపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నటువంటి వారిని పరువు నష్ట ధావా వేయడం కూడా జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఏకాంబరెడ్డి, ఖాదరవల్లీలు 100కు 35 రూపాయలు వడ్డీ ప్రజలకు ఇచ్చి వారు చెల్లించిన యెడల వారిపై ఒత్తిడి తెచ్చి మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అనురాధ భర్త అయినా హరినాథ్ ఓ మహిళకు అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి కట్టని పక్షంలో ఇంటి దగ్గరకు వచ్చి అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఇంట్లో ఉండి వేధింపులకు గురి చేశాడని ఆవేదన వ్యక్తపరిచారు. అనురాధ భర్త బండి హరినాథ్ మటన్ అమ్మతో జీవనం సాగిస్తున్నాడు. అటువంటి వ్యక్తి అధిక వడ్డీలకు ఇచ్చి కోట్ల రూపాయలకు పడగలెత్తాడు. పట్టణంలోని ఎస్టేట్ కు చెందిన ఓ మహిళకు భూమి రాసిస్తానని కోటి ముప్పై లక్షలు డబ్బులు తీసుకొని నేటి వరకు రాసి ఇవ్వలేదు. ఇదే విషయంలో రాసి ఇవ్వకుండా పోలీసులపైనే రిట్ పిటిషన్ వేయడం విశేషం. మాజీ ఆర్మీ సైనికుడు ఏకాంబరెడ్డి 100 రూపాయలకే 45 రూపాయలు వడ్డీకి ఇస్తాడు. అప్పు ఇచ్చేసినా కూడా మా ఇంటి వద్దకు వచ్చి తీవ్ర అసభ్యకరంగా తిట్టి దుర్భసలాడడం అతని నైజం. చక్రాపేట అక్బర్ కొడుకు ఖాదరవల్లి ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకొని ఐదు వేలు పదివేలు వడ్డీలకి ఇచ్చి ఆ తర్వాత మహిళలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేసిన విషయం ప్రజలకు తెలియజేస్తామని హెచ్చరించారు.



# మాతమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి

**(మొదటి పేజీ తరువాయి)**జరుగుతుందని తెలియజేశారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొనడం జరిగినది.





సూర్య

గురువారం
22 మే 2025

# ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ విజయవంతం





**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని అన్ని పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు కలిసి సింధూర్ సంఘటన భారత్ పాకిస్థాన్ పై సాధించిన విజయానికి చిహ్నంగా సింధూర్ విజయోత్సవ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం అరవపల్లి శ్రీకృష్ణ ఆలయం నుండి సుమో స్టాండ్ వరకు భారత్ మాత స్లోగన్ చేసుకుంటూ భారీ జాతీయ జెండా తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారత్ సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించి మరి పాకిస్తాన్ కు ఎదురు నిలిచి తరికోట్టడ గల ఘనులు అని కొనియాడారు. పహల్గాము ఉగ్రవాద దాడికి ప్రతీకారం తీసుకున్న ఘనత భారత్ సైనికులకు దక్కుతుందని అన్నారు. అలాగే భారతదేశం పై ఎవరైనా సరే ప్రతి దాడికి దిగితే వారిని ఉపేక్షించేది లేదని దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ కి దేశ ప్రజలు ఎప్పుడూ మద్దతు ఉంటుందని అన్నారు. యుద్ధంలో అమరులైన జవానుల కు నివాళి అర్పిస్తూ భారీ ర్యాలీలో వారిని మనన చేసుకుంటూ ముందుకు సాగింది. దేశం కోసం అమరులైన వీరులారా మిమ్మలను ఏనాటికి మరువం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ అధికారుల తమ వంతు ర్యాలీ మద్దతు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం నాయకులు, జనసేనా నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన కోరముట్ల శ్రీనివాసులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు ఈరోజు గుంటూరు లో మధ్యాహ్నం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి తాజా పరిస్థితుల గురించి మాట్లాడడం జరిగిందని మీడియా వారికి తెలియజేశారు.

## మిట్స్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన ఈఏపిసెట్ - 2025

**- పటిష్ట ఏర్పాట్లు చేసిన కళాశాల యాజమాన్యం**



**కురబలకోట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇంజనీరింగ్,అగ్రికల్చర్ మరియు ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కొరకై ఆంధ్రప్రదేశ్ ఈఏపిసెట్ – 2025 (ఇంజనీరింగ్)ను బుధవారం ప్రారంభించింది. ఈ పరీక్షలకు మిట్స్ కళాశాల కేంద్రంగా ఉంది. ఇందులో భాగంగా తొలిరోజైన బుధవారం ఉదయం 267కిగాను 259 మంది విద్యార్థులు మరియు మధ్యాహ్నం 267కిగాను 251 ఈ పరీక్షలలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ పరీక్షను ఆన్లైన్ ద్వారా ఉదయం 9 నుంచి 12 మరియు మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు,సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఈ పరీక్షా సజావుగా సాగుతోందన్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం అన్ని వసతులు కల్పించారు.

## ఇతడిని గుర్తు పడితే తెలపండి : రాజంపేట అర్బన్ సీఐ రాజా





**రాజంపేట, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలం ఎన్. ఆర్ పురానికి చెందిన కాళీ నాగమణి అనే మహిళ ఈనెల 7వ తేదీన రాజంపేట మార్కెట్ సమీపంలో పర్సు పోగొట్టుకున్నందని రాజంపేట అర్బన్ సిఐ రాజా తెలిపారు. ఆ పర్సును ఓ వ్యక్తి తీసుకున్నట్లు సీసీ కెమెరాలో కనిపించిందని, అతని ఆచూకీ తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. పర్సులో 10 వేలు నగదు, కమ్మలు, మాటీలు ఉన్నాయన్నారు. ఇతని ఆచూకీ తెలిపిన వారికి 5000 రూపాయలు నగదు బహుమతి ఇస్తామని బాధితులు తెలిపారు.

## నారమాకులతాండాలో ఘనంగా మారెమ్మ జాతర

**- హాజరైన వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** నారమాకులతాండా ప్రజల ఆరాధ్య దైవం,తాండా ప్రజల కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన మారెమ్మ జాతర బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక వైసిపి నాయకులు,తాండా ప్రజల ఆహ్వానం మేరకు నిస్సార్ అహమ్మద్ జాతరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మారెమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ నారమాకులతాండా ప్రజల ఆరాధ్య దైవం మారెమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ జాతరలో సర్పంచ్ మంగూ నాయక్,ఆనంద్ రెడ్డి,అమర్‌నాథ్ రెడ్డి,హరి నాయక్,ఎస్. రెడెప్ప నాయక్,మునిస్వామి నాయక్,నరసింహులు నాయక్,నాగు నాయక్,ఈశ్వర్ నాయక్,కొత్తపల్లె మహేష్ బాబు,నర్సింహులు, చిప్పిలి మల్లికార్జున రెడ్డి వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## కళాజాత ద్వారా హెచ్.ఐ.వి వ్యాధిపై ప్రజలకు చైతన్యం

**- హాజరైన ప్రభుత్వాసుపత్రి ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘన**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో కే.సీ.నటరాజ్ కళాబృందం వారిచే బుధవారం మదనపల్లి,టమోటా మార్కెట్ వద్ద హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పిస్తూ,జానపద గీతాలు ద్వారా నాటికల ద్వారా ప్రజలను చైతన్య పరచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాపి ఎలా జరుగుతుంది. హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులు ఏఆర్టీ మందులు తప్పకుండా వాడాలని,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదని అదేవిధంగా 1097 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనచేతన ప్రాజెక్ట్ మేనేజర్ ఓబులేసు,సభ్యులు,ప్రభుత్వ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి,ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘన పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలను పరిశీలించిన డ్వామా పీడీ వెంకటరత్నం



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో మే నెల ఆఖరుకు ఉపాధి హామీ పనులలో నిర్దేశిత లక్ష్యం 365 ఫారం పాండ్స్ పూర్తి చేయాలని ఉపాధి హామీ అధికారులను జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలోని కుక్క రాజు పల్లి లో ఇంకుడు గుంతలను పరిశీలించి సంతృప్తి చెంది ఇదే స్ఫూర్తితో మండలంలో సైతం ఇంకుడు గుంతల పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు పండ్ల తోటలు, పశుగ్రాస పెంపకాలపై అవగాహన పెంచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయన వెంట ఏపిఓ అంజనప్ప, ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ బాలగంగాధర్, క్షేత్ర సహాయకుడు చంద్రారెడ్డి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## చిట్వేలిలో ఘనంగా ప్రారంభమైన 2025 యోగాంధ్ర

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చి ట్వేలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే మోహన్, మండల తహసిల్దార్ మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే మోహన్, తహసిల్దార్ మోహన్ కృష్ణ మాట్లాడుతూ భారత దేశ వారసత్వంగా వస్తున్నయోగాను జూన్ 21వ తేదీ జరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మే 21 నుండి నెలరోజుల పాటు యోగ పై ప్రజలకు అవగాహన కల్పించి సాధన చేయాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ అయిన ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ యోగా ఒక్కరోజు సాధన తో ముగించకుండా యోగాసనాలను క్రమం తప్పకుండా చేస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునీ , ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు యోగాసనాలతో సాధన చేపించారు. ఈ కార్యక్రమంలో మరొక ట్రైనర్ అంజన్న మండలంలోని పంచాయతీ సిబ్బంది , రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది మొదలు అన్ని శాఖల వారు, మోదలగుఅన్ని శాఖల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి పాలాభిషేకం : హర్షం వ్యక్తం చేసిన రేషన్ డీలర్లు




**రాయచోటి,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,అలాగే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో ఆర్టీసీ బంగ్లా సర్కిల్ లో జిల్లా అధ్యక్షులు సి. సుధీర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.మౌలాలి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న రేషన్ డీలర్లు అందరి తరపున శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నామనీ, ఎందుకంటే నిన్న జరిగిన మంత్రివర్గం ఈ మీటింగ్ ఏదైతే ఉందో ఈ రాష్ట్రంలో ఉన్న డీలర్ల చీకటి బ్రతుకులు నుంచి ఒక వెలుగు నింపింది అని, అది మామూలు వెలుగు కాదు ఎందుకంటే ఈ వ్యవస్థకు సంబంధం లేని వాళ్ళని తెచ్చిపెట్టి నానా అగచాట్లు పెట్టింది గత ప్రభుత్వం అని, ఈ ఐదు సంవత్సరాలు కాలంలో డీలర్లు అనేవాళ్లు అసలు ఉన్నారా అనే సంగతి కార్డుదారులు మరిచి పోయే స్థాయికి పోయేలా చేసిందనీ, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిన్నటి రోజు ఏదైతే ఉందో అది మా జీవితాల్లో మరుపు రానటువంటి రోజనీ ,మీరు తీసుకున్న నిర్ణయానికి సర్వదా సతదా కట్టుబడి మా రాష్ట్ర సంఘం నాయకులు ఏదైతే మాకు దిశా నిర్దేశం చేస్తారో దానికి అనుగుణంగా మేము మీకు ప్రజలకు సేవలు అందించడానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేసుకున్నారు. నిజంగా ఇది ఒక భావోద్వేగానికి గురి అయినటువంటి సందర్భం అని, కరోనా సమయంలో డీలర్ కుటుంబాల్ని పణంగా పెట్టి సేవలందించిన ఘనత ఈ రాష్ట్రంలో ఒక డీలర్‌కి దక్కడం మాకు అదృష్టం అని, అలాగే మా తోటి డీలర్లని కొంతమందిని కోల్పోవడం చాలా బాధాకరం అని, మా నాయకులు ఎప్పటికప్పుడు మా వెన్నంటే ఉండి మాకు ఒక సమయస్ఫూర్తి ని అందిస్తూ గడచిన ఈ కాలమంతా కూడా ఒక పీడకలగా మేము భావించుకుంటూ ముందు ముందు రోజుల్లో మన ఈ కూటమి ప్రభుత్వానికి పేరు తీసుకురావడానికి ఎంతగానో కృషి చేస్తాం అని, మీరుచూపినఈచొరవ అనితర సాధ్యం గొప్ప గొప్ప మహాను భావులకే వస్తాయి ఇలాంటి ఆలోచనలనీ ,కాబట్టి ఇకనుండి మేమంతా కూడా మానాయకులు వెంటే ఉంటూ మీతో పాటుగా పయనం సాగిస్తామనితెలియజేయడమైనది, కార్యక్రమంలో అంజద్, అఫ్జల్, బషీర్, ఇలియాస్‌కోటేశ్వరయ్య,సుబ్బరాయుడు,బుజ్జిబాబు,రెడ్డప్ప,నాగ రాజా, భాస్కర, జిల్లాలోని రేషన్ డీలర్లు మండల ప్రెసిడెంట్లు పాల్గొన్నారు

## మినీ మహానాడును విజయవంతం చేయాలి



**గాలివీడు, మేజర్ న్యూస్ :** 24వ తేదీన మండల కేంద్రానికి సమీపంలోని శ్రీనాథ్ కళ్యాణ మండపంలో జరుగు నియోజకవర్గ స్థాయి మిని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని శ్రీకాంత్ రెడ్డి హౌస్ లో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మహానాడు కార్యక్రమాన్ని ఈసారి గాలివీడు మండలం లో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున తరలిరావాలని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక కార్యకర్తలు చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగేఈనెల27నుంచి కడపలో మహానాడు కార్యక్రమం ప్రారంభం కానున్నదని 29న జరిగే మహానాడు బహిరంగ సమావేశానికి భారీఎత్తునతరలివెళ్లాలనిఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి వినతులనుస్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయిని చెరువు ఆక్రమణలు తొలగించాలని రైతుల ఆవేదన



**కలకడ,మేజర్ న్యూస్ :** కలకడ మండలం గుడిబండ పంచాయతీ తెట్టు గ్రామంలో సర్వే నెంబర్ -244 లో చెరువు ఆక్రమణకు గురైందని తెట్టు, పాపుగారి పల్లికి చెందిన పశువులు ఇతర మూగ జీవాలు నీరు త్రాగడానికి, పశుగ్రాసనకు ఉపయోగపడుతున్నటువంటి చెరువును పెత్తందారులు ఆక్రమించారని. ఆక్రమించడమే కాకుండా చెరువులో నీరు నిలవకుండా గండి కొట్టారని చెరువు భూమిని పొలంలో కలుపుకున్నారని గ్రామస్తులుఆవేదనవ్యక్తంచేశారు దీని విచారించి ఉపాధి హామీ పథకం కింద చెరువుని త్రావి నీటి నిలువ సమర్థ్యని పెంచాలని గ్రామస్థులు కోరుచున్నారు. ప్రశ్నించిన గ్రామస్తులపై దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మార్వోకి వినతి ఇవ్వడం జరిగింది. దీనిపైన స్పం దించిన ఎమ్మార్వో ఆక్రమణలపైన గ్రామంలో పర్యటించి విచారించడం జరిగింది ఆక్రమాదారులపై విచారించి చర్యలు తీసుకుంటాం అన్నారు.



## పూరి గుడిసెలు లేని జిల్లాగా తీర్చిదిద్దరడమే ప్రభుత్వ లక్ష్యం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట డివిజన్ పరిధిలో చిట్వేల్ మం డలంలోయం రాచపల్లి పంచాయతీలోని మైల పల్లి రాజారెడ్డి ఎస్టీ కాలనీలో 60 కుటుంబాలు నివాసము ఉన్నారు. ఇ ఇంకను 20 కుటుంబాలకు పూరి గుడుసేల్లో నివసిస్తున్నారు. ఆ గ్రామాన్ని సందర్శించిన జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి శివయ్య మాట్లాడుతూ వారికి తక్షణమే నూతన గృహాలు మంజూరు చేస్తూ అలాగే జిల్లాలో ఏ హాబిడేషన్లో కూడా పూరిగుడిలు లేకుండా చూడడమే లక్ష్య మన్నారు గృహాలు లేని వారందరికీ పూర్తిగా పక్కా గృహాలు మంజూరు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత గృహ నిర్మాణ శాఖ రాజంపేట డివిజనల్ అధికారి మురళీకృష్ణ , మండల ఏఈ సుధాకర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఇంజనీర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూపన్న బాటలో వెంకటరెడ్డి పల్లి గ్రామం వైసీపీ అడ్డాలో సైకిలెక్కిన 120 కుటుంబాలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని వెంకటరెడ్డి పల్లి గ్రామంలో చారిత్రక రాజకీయం ఆవిష్కృతమైంది. ఇప్పటి వరకు వైసీపీకు మద్దతుగా నిలిచిన ఆ గ్రామస్తులు , రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జి,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో తొలిసారిగా పసుపు జెండా ఎగరడం, టిడిపికి గ్రామ ప్రజల ఘన స్వాగతం, ఒక కొత్త యుగానికి నాంది పలికింది.వైసీపీ అడ్డాగా పేరుగాంచిన వెంకటరెడ్డి పల్లి గ్రామంలో, 120కి పైగా కుటుంబాలు వైసీపీకి గుడ్ బై చెప్పి, ముక్కా రూపానంద రెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు.ఈ నేపథ్యంలో అభివృద్ధి అంటే కేవలం చంద్రబాబుతోనే వస్తుందని ..”సైకిల్ మాకు భవిష్యత్‌ను అందించే సాధనం” అంటూ గ్రామస్థులు గట్టిగా తెలిపారు.గండ సుబ్బారామరెడ్డి, గండ ప్రభాకర్ రెడ్డి, గండ రాజారెడ్డి, యమ్మసాని ఈశ్వర్ రెడ్డి, నాగోల వెంకటరెడ్డి, నాగోల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వెంకటరెడ్డి పల్లి గ్రామ ప్రజలు భారీ ఎత్తున సైకిల్ కు జై కొట్టారు.ఈ కార్యక్రమానికి ముక్కా రూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ హాజరైరు. ఈ సందర్భంగా ముక్క కుటుంబానికి ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు “రూపన్నకు జై!” అంటూ నినాదా లతో గ్రామాన్ని హోరెత్తించారు. రూపానంద రెడ్డికి క్రేన్‌తో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఇన్నేళ్లుగా టీడీపీ పార్టీ జెండా ఎగరని గ్రామంలో తొలిసారిగా పసుపు జెండా ఎగరడం గ్రామ చరిత్రలో మరిచిపోలేని రోజు. ఇది గ్రామ రాజకీయ దిశను మార్చే మైలురాయిగా నిలుస్తుంది.ఈసందర్భంగారూపానందరెడ్డి మాట్లాడుతూ‘ మన టీడీపీ పార్టీపై,నాపై నమ్మకంతో వెంకటరెడ్డి పల్లి



గ్రామ ప్రజలు ఇంతమంది భారీ ఎత్తున చేరడం ఓ చారిత్రాత్మకమైన విషయం.. పార్టీలోకి చేరుతున్న ప్రతి ఒక్కరికి తెలుగుదేశం కుటుంబంలోకి హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్నాము. టీడీపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను మెచ్చి.. నాపై ఉన్న నమ్మకంతో నా వెంట వస్తున్న మీ అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుం టాము. ‘అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయు కులు , మహిళలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి టిడిపి కార్యకర్త నా కుటుంబ సభ్యుడే...

## దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా మండలాన్ని కంచు కోటగా తీర్చిదిద్దాలని టిడిపి కుటుంబ సభ్యులకు సూచించారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె ప్రజల ఆరాధ్య దైవం కోటకొండ గంగమ్మ ఉత్స వంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మండలంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ జయచంద్రారెడ్డిని పూలమాలలు, దుశ్యాల వులు, బాణసంచా, ప్రత్యేక వాయిద్య బృందాలు ఊరేగింపుతో ఘన స్వాగతం పలకడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లెలోని ప్రతి టిడిపి కార్యకర్త నా కుటుంబ సభ్యుడేనని నాయ కులు, కార్యకర్తలు కలసికట్టుగా ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని భవిష్యత్తులో తంబళ్లపల్లెను టిడిపి కంచుకోటగా మార్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాభిమానంతో అవినీతి వలస నాయకులకు బుద్ధి చెప్పాలని హితబోధ చేశారు. టిడిపి కుటుంబ సభ్యులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రతి గడపలో మన కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను అవగాహన కల్పించి ఎక్కడ సమస్యలు వచ్చినా ఎప్పటికప్పుడు అధికారుల సహకారంతో పరిష్కరించాలని ఇందుకు 24 గంటలు మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి నాయకులు భాష కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి ఆ కుటుం బానికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి ని పరామర్శించారు. పురుషోత్తం స్వగృహంలో విందు కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్య క్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామ చంద్ర, తరుగుశివారెడ్డి,ఆనంద్ నాయుడు, బీసీ నాయకుడు పురుషోత్తం,క్లస్టర్ ఇన్చార్జీలు బేరి శ్రీనివాసులు,శ్రీనాథ్ రెడ్డి, కాలా నారా యణ, బిఎంఆర్, జనసేన ఎద్దుల నరసిం హులు,కన్నె మడుగు సోమశేఖర్, ఆదిరెడ్డి, శివరాం, వీరాంజనేయులు, గోపిదిన్ని చంద్ర,నరసింహులు, పెద్ద వీరభద్ర, మధు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లుమూత పర్యవేక్షణకు దూరంగా అధికారులు





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేల్ ఐసిడిఎస్ సిబ్బందిపై తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయి చిన్న పిల్లలకు అంగన్వాడి అనేది అమ్మ ఒడి తరువాత మరో అమ్మబడిగా చెప్పవచ్చు తల్లి తన బిడ్డను తన దగ్గర ఉంచుకోవలసిన వయసులో అంగన్వాడీలలో ఆ స్థాయి సౌకర్యాలు అందుతాయని అంగన్వాడీ సెంటర్లలో తమ పిల్లలను వదులుతారు కొన్ని అంగన్వాడీ సెంటర్లో పనితీరు బాగానే ఉన్నప్పటికీ మరికొన్ని సెంటర్లు అనుకున్న స్థాయిలో పిల్లలకు సౌకర్యాలు కల్పనలో విఫలమవుతున్నాయని చెప్పవచ్చు బుధవారం 10 గంటల 30 నిమిషాలు సమయాన అంగన్వాడి సెంటర్లను చూడడానికి పత్రికా విలేకరులు వెళ్ళగా పూర్తిగా అంగ న్వాడీ సెంటర్లో మూసివేసి ఉండడంతో అక్కడ నుండి సంబంధిత ఉన్నతాధికారికి విషయాన్ని చేరవేసేప్రయత్నం చేయడం జరిగింది అంగన్వాడి సెంటర్లు తీరు ఈ లా ఉంటే అంగన్వాడీల నుండి పిల్లలకు అందవలసిన సౌకర్యాలు అందుతున్నాయా అన్నది ప్రశ్నార్థ కంగా మారుతుంది అంగన్వాడీల మూత విషయం సంబం ధిత ఉన్నతఅధికారినిచరవాణి ద్వారావివరణ అడగడానికి ప్రయ త్నించగా అందుబాటులోకి రాలేదు తిమ్మాయిపాలెం ఇందిరమ్మ ఎస్టి కాలనీ పిల్లలకు సరైన వసతులు అందించడంలో ఐసిడిఎస్ సిబ్బంది పూర్తిగా విఫలం అవుతున్నారు ఏది ఏమైనప్పటికీ అంగన్వాడి సెంటర్లు తిరిగి సరైన విధంగా పనిచేసే విధంగా జిల్లాస్థాయి ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు



# ఉచిత కంటి వైద్య శిబిరం వినియోగించుకోవాలి



**సంబేపల్లి, మేజర్‌న్యూస్** : సంబేపల్లి పోలీస్‌స్టేషన్‌లోరాయచోటి చెందిన అగర్వాల్ కంటి వైద్య బృందం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చినట్లు ఎస్ఐ భక్తవత్సలంతెలిపారు. పోలీస్‌స్టేషన్లో సిబ్బం దికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి వారికి సరిపడే అద్దాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మనిషికి కంటి చూపు ఎంత అవసర మని తెలిపారు మనిషి అవయవాలలో కంటికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వయసు పైబడిన ప్రతి ఒక్కరికి దృష్టిలోపం వచ్చే అవకాశం ఉందన్నారుఉచితంగావైద్య శిబిరాలు ఏర్పా టు చేసి వైద్య సేవలు అందించడం సంతో షంగాఉందన్నారు. ప్రతిఒక్కరుఈ అవకా శాన్నివినియోగించుకో వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అగర్వాల్ కంటి వైద్య బృందంవీరాంజ నేయులు, హెడ్ కానిస్టేబుల్ బాదుల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాజాత ద్వారా హెచ్.ఐ.వి వ్యాధిపై ప్రజలకు చైతన్యం

## – హాజరైన ప్రభుత్వాసుపత్రి ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వైద్యఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో కే.సీ. నటరాజ్ కళాబృందం వారిచే బుధవారం మదనపల్లి,టమోటా మార్కెట్ వద్ద హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పిస్తూ,జానపద గీతాలు ద్వారా నాటికల ద్వారా ప్రజలను చైతన్యపరచారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాపి ఎలా జరుగుతుంది. హెచ్.ఐ.వి వ్యాది. గ్రస్తులు ఏఆర్టీ మందులు తప్పకుండా వాడాలని,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదని అదేవిధంగా 1097 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనచేతన ప్రాజెక్ట్ మేనేజర్ ఓబులేసు,సభ్యులు,ప్రభుత్వ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి,ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘన పాల్గొన్నారు.

# ఆ సచివాలయంలో విధులకు ఆలస్యంగా హాజరు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం సచివాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని అక్కడ ప్రజలు వెళ్లి తమ సమస్యలను చెప్పుకుంటారు అనే ఉద్దేశంతో ప్రభుత్వాలు సచివాల యాలను ఏర్పాటు చేస్తే కొన్ని సచివాలయాల సిబ్బంది మాత్రం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నారు మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మార్గోపల్లి సచివాలయం లో 11 గంటలకు కూడా కేవలం వెల్ఫేర్ అసిస్టెంట్ మాత్రమే హాజరైనారు మార్గోపల్లి సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రం కానీ ఆరోగ్య కేంద్రం గానీ ఓపెన్ చేయకపోవడంతో ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బందులు పడ్డారు ప్రస్తుతం గ్రామాలలో జ్వరాలలో ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు ముఖ్యంగా పఆరోగ్య కేంద్రాన్ని పై మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కచ్చితంగా ఈ కాలంలో వైద్య సిబ్బంది అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు సంబంధిత సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించే విధంగా మండల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు సంబంధిత అధికారిని వివరణ అడగడానికి ప్రయత్నం చేయగా ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో యోగ పైన శిక్షణ ఉండడంవల్ల ఆలస్యంగా వస్తున్నరేమో కచ్చితంగా సమయపాలన పాటించే విధంగా తను చూస్తానని తెలియజేయడం జరిగింది మండల స్థాయి అధికారి ఉదయం కార్యాలయానికి వచ్చి కార్యాలయంలో



కార్యక్రమంముగించుకుని కొన్ని సచివాలయాలను కూడా ఆయన పర్యవేక్షించడం ప్రత్యక్షంగా వెళ్లడం జరిగింది మండల స్థాయి అధికారి పనితీరు బాగానే ఉన్నప్పటికీ కొన్ని సచివాలయాల పైన మాత్రమే విమర్శలు ఉన్నాయి



# జైకా ప్రాజెక్ట్ సహకారంతో వి.సి.జి,ఎం.ఆర్.జి మహిళా సభ్యుల శిక్షణా కార్యక్రమం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** జైకా ప్రాజెక్ట్ సహకారంతో వి.సి.జిఎం.ఆర్.జి మహిళా సభ్యుల శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని పెంచుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పెంచుపాడు పాల శీతలీకరణ ప్రాంతం ఏరియా మేనేజర్ పెద్దపాళ్యం కృష్ణప్ప మాట్లాడుతూ శ్రీజ ప్రపంచంలో మహిళల పాల ఉత్పత్తిదారుల కోసం ఏర్పడిన సంస్థ,మహిళా పాల ఉత్పత్తిదారులే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అండ్ చైర్మన్ వరకు అందరూ మహిళా పాల ఉత్పత్తిదారులు ఉండటం విశేషమన్నారు.శ్రీజ పది సంవత్సరాలుగా పాలసేకరణ మహిళా ఉత్పత్తిదారుల ద్వారా ఈరోజు వరకు 7 లక్షల పైచిలుకు పాలను శ్రీజ గ్రామస్థాయి నుంచి సేకరిస్తుందని,పాలను ప్రాసెసింగ్ తర్వాత మదర్ డైరీ సహకారంతో మార్కెటింగ్‌లో పాలు,పాల పదార్థాలుగా వినియోగదాలకు అందు బాటులో ఉంటున్నాయన్నారు.శ్రీజ గ్రామస్థాయి వి.సి.జి మరియు ఎం.ఆర్.జి మహిళా సభ్యుల విధులు,బాధ్యతలను తెలియజేస్తూ (వీ.సీ.జీలను గ్రామస్థాయిలో ప్రతి ఏడు మందిలో ఒకరిని కనీసం ముగ్గురు లేదా ఏడు మందిని గ్రామస్థాయి పాల సేకరణ కేంద్రాన్ని బట్టి ఎన్నుకోవడం జరుగుతుంది అలాగే వీరికి చదవడం,రాయడం,శ్రీజ గ్రామస్థాయి పాల సేకరణ కేంద్రంలో క్రమం తప్పకుండా ఎక్కువ రోజులు పాలు సరఫరా చేస్తున్న మహిళ సభ్యులను ఎన్నుకుంటారని, వీరికి పదవీకాలం రెండు సంవత్సరాలుగాను ఉంటుందన్నారు.ఇలా ప్రతిసంవత్సరం సభ్యులు ఎన్నిక కొత్త వారిని ఎన్నుకోవడం ఉంటుందని మరియు పాలనాణ్యత పెరుగుదల కోసం ఆవులకు నాణ్యమైన శ్రీజ క్యాటిల్ ఫీడ్,మినరల్ మిక్చర్,వాడాలని వివరించారు. అనంతరం ఏరియా పి.ఐ.బి యం శంకర్ మాట్లాడుతూ శ్రీజ వి.సి.జి/ఎం.ఆర్.జి మహిళా సభ్యులు శ్రీజ డైరీకి మరియు గ్రామస్థాయి శ్రీజ మహిళా పాల సరఫరా సభ్యులకు ఒక వారధిలాంటి వారని మరియు శ్రీజ డైరీలో జరుగుతున్న ప్రతి విషయాన్ని సభ్యుల వరకు చేర్చడం మరియు వారి సమస్యలను శ్రీజ డైరీ సిబ్బంది వరకు తీసుకు రావలసిన బాధ్యతలను చెప్పటం జరిగింది.శ్రీజ మహిళా వి.సి.జి/ఎం.ఆర్.జి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జైకె సంస్థ సహకారంతో శ్రీజ డైరీ వారు శ్రీజ మిల్టన్ వాటర్ బాటిల్,ఆవుల పొదువాపు నివారణ కొరకు సాఫ్ కిట్,స్ప్రే గన్ ,హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్ నీఉచితంగా శ్రీజ వి.సి.జిఎం.ఆర్.జి మహిళా సభ్యులకు 53 మందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా సూపర్వైజర్ చలపతి పాలమిత్రలు పాల్గొనడం జరిగింది.

## త్రాగునీటి బోరుకు మరమ్మతులు చేపట్టిన అధికారులు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం పాత సచివాలయం వద్ద త్రాగునీటి మోటర్ చెడిపోవడంతో వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి మోటర్ ను బయటికి తీయించి త్వరగ తిన రిపేర్ చేయించి వెంటనే ప్రజలకు త్రాగునీరు అందించేలా చర్యలు చేపట్టారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే గ్రామ సచివాలయంలో తెలపాలన్నారు ఆ సమస్యకు పరిష్కారం చేపడతామని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం మోటార్ మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్పింగ్ మైండ్స్ సభ్యుడు కేశవ్,పావని దంపతుల ఆదర్శం

– ఆడపిల్ల పుట్టిన వేళ రక్తదానం,అన్నదానం

– అభినందించిన హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో అమ్మాయి పుట్టిందంటేనే ఆలోచనలో పడే తల్లిదండ్రులు కానే పుంగనూరుకు చెందిన హెల్పింగ్ మైండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యుడైన కేశవ్,పావని దంపతులకు మే 18న మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో ఆడపిల్ల పుట్టింది.ఆడపిల్ల పుట్టిందని ఆనందం వ్యక్తం చేస్తూ హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవుతూనే బుధవారం 10 మందికిఆదర్శంగాఉండేలా అన్నార్తుల ఆకలి తీర్చడానికి మదనపల్లి ఆర్టీసీ బస్టాం డులో ఫుడ్ బ్యాంక్‌లో ఆహారం అందు బాటులో ఉంచి,మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంకులో రక్తదానంచేసి ఆదర్శంగా నిలిచాడు కేశవ్.ఈ సందర్భంగాహెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ హర్షం వ్యక్తం చేస్తూ తమ సంస్థసభ్యుడుఇంతటిఆదర్శనీయమైన కార్యక్రమం చేసినందుకు అభినందనలు తెలియజేస్త, ఆడపిల్ల పుట్టగానే రక్తదానం అన్నదాన వితరణ చేసిన మొట్టమొదటి జంటగా తమ సంస్థసభ్యుడు కేశవ్ అవ్వడం చాలాగర్వంగా ఉందని పేర్కొన్నారు.కేశవ్ దంపతుల స్ఫూర్తితో ఆడపిల్లల పుడితే ప్రతి ఒక్కరూ గర్వంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.



# స్వాస్థ ఆసుపత్రి సౌజన్యంతో రాజానగర్‌లో ఉచిత వైద్య శిబిరం

– టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం పర్యవేక్షణ





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న స్వాస్థ ఆసుపత్రి సౌజన్యంతో నీరుగట్టువారిపల్లి రాజానగర్ నందు బుధవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత ఎక్కువగా నివాసముండే నీరుగట్టువారిపల్లెలో స్వాస్థ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం హర్షణీయమన్నారు.దాదాపు 300 మందికిపైగా ప్రజలు ఈ శిబిరానికి విచ్చేసి బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించుకొని వారానికి సరిపడా మందులు ఉచితంగా తీసుకున్నారు.ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన స్వాస్థ ఆసుపత్రికి,వైద్య బృందానికి,ఇందుకు సహకరించిన మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అనంతరం స్వాస్థ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ కృష్ణ తేజ మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో,గ్రామీణ ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన వైద్య సేవలు అందించడం కోసం స్వాస్థ హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.హాస్పిటల్ యొక్క వైద్యసేవలు ప్రజలకు వివరించారు.స్వాస్థ హాస్పిటల్ నందు ఎమర్జెన్సీ ఫిజియోథెరపీ మరిన్ని సేవలు పేద ప్రజల కోసం అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,రాటకొండ శ్రీనివాసులు నాయుడు, రమేష్ రెడ్డి,రెడ్డి రాయల్,స్వాస్థ ఆసుపత్రి డాక్టర్ కృష్ణతేజ,నర్సులు రజియా, నిర్మల,ల్యాబ్ టెక్నీషియన్ ధరణి,హరి,హేమంత్,ఫీల్డ్ ఆఫీసర్ పవన్, ఫార్మసీ వరలక్ష్మీ, స్వాస్థ ఆసుపత్రి సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది సిబ్బంది రాజానగర్ ప్రజలు పాల్గొన్నారు.

# పీలేరు పంచాయతీ భావన రూపురేఖలు మార్చేసిన కార్యదర్శిగురు మోహన్



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పంచాయతీ భవన రూపురేఖలను కార్యదర్శి గురు మోహన్ మార్చేశారు. ఈయన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి 11 నెలలు కావస్తున్నది. అప్పటినుండి ఇప్పటివరకు భవనంతో పాటు ఎన్నోవిప్లవాత్మకమార్పులుతెచ్చారు. పాలక వర్గం ఉన్నప్పటికీని వారిని లెక్కపెట్టకుండా పంచాయతీ సిబ్బందితో కఠినంగా మాట్లాడుతూకి రావాల్సిన మొండి బకాయిలను వసూలు చేయించారు. ఈ పంచాయతీలో స్వీపర్లు టెక్నీషియన్ కార్యాలయ సిబ్బంది మొత్తం 85 మంది ఉన్నారు. వారి అందరికీ రావలసిన నాలుగు నెలల బకాయి జీతాలను చెల్లించారు. పంచాయతీ కార్యాలయానికి పని నిమిత్తం వచ్చే వారి వద్ద నుండి ఎలాంటి లంచాలు తీసుకోకూడదని బోర్డు పెట్టారు. గత నెలలో జరిగిన పంచాయతీ వారపు సంత దినసరి కూరగాయల మార్కెట్ వేలం పాటలో అవినీతికి తావు ఇవ్వకుండా 10 లక్షల అదనపు ఆదాయాన్ని చేకూర్చారు. కుక్కలను పట్టుటకు కార్యాలయంలోని ఓ వ్యక్తికి అప్పగించగా కుక్కకు ?500 మేరకు ఆయన ఒప్పించారు అయితే కార్యదర్శి తానే స్వయంగా కుక్కలను పట్టే వారిని మాట్లాడి 200 రూపాయలకే ఖరారు చేయించారు. మురికినీటికాలువల శుభ్రత తానే స్వయంగా ఉండి తీయించారు. వారపు సొంత జాగాలో పేరుకుపోయినమట్టికుప్పలను తొలగించారు. వారపు సంతలో వీధి దీపాలను త్రాగునీటిని ఏర్పాటు చేయించారు. అయ్యప్ప నాయన చెరువుకు పింఛానది నుండి నీరు పోవుటకు పూడికలు తీయించారు. ఈయన చరవతో చెరువు నిండినది ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న కాలువలను మరమ్మత్తులు చేయించి నందున వర్షపు నీరు అంతయు చెరువుకు పోతున్నాయి. కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఆవరణంలో పూల కుండీలు ఇన్ఫర్మేషన్ డైరెక్టరీ పనుల మీద వచ్చే వారికి హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేశారు. ఆర్వో ప్లాంట్లను మరమ్మత్తు చేయించారు. అన్నమయ్య జిల్లాలో పీలేరు పంచాయతీ పైలెట్ పంచాయతీగా ఎంపిక అయినందున తదనగ కేరళ రాష్ట్ర పంచాయతీ ఏ విధంగా ఉంటాయో ఆ విధంగా ఆధునీకరణ పనులను కార్యదర్శి చేయిస్తున్నారు.

# పాపిరెడ్డి రఘునాథరెడ్డికి కన్నీటి వీడ్కోలు





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అర్చన విద్యాసంస్థల అధినేత మదన మోహన్ రెడ్డి తండ్రి, కంచాలమ్మ గండి చెరువు ఆయు కట్టుదారుల కమిటీ అధ్యక్షుడు పాపిరెడ్డి రఘునాథ రెడ్డి అంత్యక్రి యలు బుధవారం ముగిశాయి. కుటుంభ సభ్యులు, బంధువులు, స్నేహితులు, రాజకీయ పార్టీల నాయ కులు, కార్యకర్తలు,పలు విద్యా సంస్థల కరెస్పాండెంట్‌లు అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు జరి గాయి. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఎగువ అబ్బవరం కట్టవ క్రింద పాపిరెడ్డిగారిపల్లెలోని వారి నివాసం నుంచి అర్చన విద్యా సంస్థల సమీపం వరకు అంతిమయాత్ర జరిగింది. భౌతిక కాయాన్ని ఖననం చేశారు.ప్రముఖుల నివాళి : రఘునాథ రెడ్డి కాయాన్ని జిల్లాలోని పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. వారి కుమారులు జయరామి రెడ్డి, మదన మోహన్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి లను ,వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి,రాహుల్ రెడ్డి, మాజీ టిటిడిబోర్డ్‌మెంబర్ సుగవాసి ప్రసాద్ బాబు, రాయలసీమ విద్యా సంస్థల అధినేత ఆనంద రెడ్డి, సంబేపల్లె మాజీ జెడ్ పీటిసి మల్లు నరసా రెడ్డి, రాయచోటి జెడ్ పి టి సి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్ పి టిసి అనుమపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి, పెద్దమండెం ఎంపిపి శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, అపుస్మా రాయలసీమ అధ్యక్షుడు విశ్వం విశ్వనాథరెడ్డి, అపుస్మా జిల్లా అధ్యక్షుడు వి ఆర్ వెంకట్రామి రెడ్డి,డిగ్రీ కళాశాలల రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రెడ్డి, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాస రాజు,ఎస్‌టియు శివారెడ్డి, వైఎస్ఆర్ టి ఎఫ్ రెడ్డెప్ప రెడ్డి, తెలుగునాడు సంజీవ రెడ్డి, మనోహర్,డైట్ లెక్చరర్ మడి తాటి నరసింహారెడ్డి,కుస్మా అధ్యక్షుడు జోగి రామిరెడ్డి , నాయకులు అశోక్ రెడ్డి, బయారెడ్డి, రమేష్ రెడ్డి,సాయి ఇంజనీరింగ్ కళాశాల సుధాకర్ రెడ్డి, బీఈడీ కళాశాలల జిల్లా అధ్యక్షుడు విజయ్, వశిష్ట స్కూల్ ప్రభాకర్, రాజు స్కూల్ అధినేత విజయ్ మోహన్ రాజు ప్రిన్సిపాల్‌శంకర్ నారాయణ,కరెస్పాండెంట్ లు వెంకట్రామి రెడ్డి, నాగేశ్వర రావు, నాగేంద్ర, చలమారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,రాజశేఖర్, బిజెపి నాయకులు శివగంగిరెడ్డి, బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల భాస్కర్, వైద్యులు మహేశ్వరరాజు , లక్ష్మీ ప్రసాద్,మురళీ మోహన్, చింతల అరుణ్, యుగంధర్, టిడిపి నాయకులు రమణారెడ్డి, కొండా భాస్కర్ రెడ్డి, మడితాటి రవీంద్రా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుగవాసి జానకి రామ్, మన్నేరు రామాం జులు, వైఎస్ఆర్ సిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, సుగవాసి శ్యామ్, కొత్తిమీర ప్రసాద్,మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డిపలువురు కౌన్సిలర్లు, పురప్రముఖులు, పీడీ అసోసియేషన్ సంఘ నాయకులు వీరాంజజేయులు, మనోహర్ రెడ్డి, నరేంద్ర, శ్రీనివాసులు ,ఉస్మా అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీనివాస రెడ్డి,రమేష్ రెడ్డి పలువురు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులుకన్నీటి నివాళులు అర్పించారు.

## దేశానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి

– అన్నమయ్య జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిగార్ సుల్తానా వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : భారతరత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశానికి అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతా యని అన్నమయ్య జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిగార్ సుల్తానా పేర్కొన్నారు.బుధవారం స్థానిక కదిరి రోడ్డు నందు తన కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.నవ భారత నిర్మాత,యువతకు స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ అని పేర్కొంటూ ఆయన వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిఘార్ సుల్తానా మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుంద న్నారు.స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశంకోసంచేసిన కృషి మరువలేనిదని కితాబునిచ్చారు.ఆనాడే కంప్యూటర్ రంగాన్ని భారత దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది రాజీవ్ గాంధీనే అని గుర్తు చేశారు.గ్రామీణ అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కషి చేశారని, ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. రాజీవ్ గాంధీని ఎల్టీటిఈ ఉగ్రవాదులు పొట్టన పెట్టుకోవడంఅత్యంతబాధాకరమన్నారు.అయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలోకాంగ్రెస్‌డిస్ట్రిక్ట్‌యూత్ ప్రెసిడెంట్ కొండు పల్లి ఆనంద్,పార్టీసీనియర్‌నాయకులుగుండాలరామచంద్రలు పాల్గొన్నారు.

## వికలాంగుల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని వికలాంగుల ఇద్దరు విద్యార్థులకుకడపపట్టణంలోనీసర్వ శిక్ష అభియాన్ కార్యాలయంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నిత్యానంద రాజు, ఎడి కృష్ణ కిషోర్, ఆర్ జె డి శ్యామల్, ఐ ఈ కోఆర్డినేటర్ రమణమూర్తి చేతుల మీదుగాఉపకరణాలుపంపిణీ చేయడం జరిగిందని ఒంటిమిట్ట భవిత స్కూల్ హెచ్ఎం గంగులప్పతెలియజేశారు కార్యక్రమంలో వికలాంగులుపిల్లలుతల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భారతదేశ అభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు అమోఘం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ - కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో రాజీవ్ గాంధీకి ఘననివాళి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పిన్న వయసులోనే భారతదేశ ప్రధానమంత్రి పదవిని స్వర్గీయ రాజీవ్ గాంధీ అలంకరించి దేశ భవిష్యత్తుకు గొప్ప విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వర్ధంతిని పురస్కరించుకొని దొంతివీధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెడ్డి సాహెబ్ ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. మాజీ ప్రధానమంత్రి అనంతరం బెంగుళూరు బస్టాండు నందు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తుకు అనాడే అభివృద్ధికి వేసిన బీజాలు నేడు మహావృక్షాలై ఫలాలు అందిస్తున్నాయని గుర్తుచేశారు.దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ,ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం,పరిశ్రమలకు రాయితీలు,పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టం చేయడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకువచ్చారన్నారు.21వ శతాబ్దిలోనే దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారన్నారు.ఆయన యువ తరంలో శక్తివంతమైన మార్పును ఆకాక్షించి కంప్యూటర్ రంగానికి ప్రాధాన్యతనిచ్చి దేశం ప్రగతి దిశలో పయనించడానికి అనాటి ప్రధానిగా ఎనలేని సేవలు అందించారన్నారు.రాజీవ్ ప్రభుత్వం అత్యాధునిక టెలి కమ్యూనికేషన్ టెక్నాలజీని దేశీయంగా అభివృద్ధి చేయడానికి 1984లో ‘సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్’ స్థాపించిందనీ 1985 విద్యను సార్వత్రికీక రించడానికి ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ’ని ప్రారంభించారనీ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఓపెన్ యూనివర్సిటీల ప్రారంభానికి ఇది స్ఫూర్తిగా నిలిచిందన్నారు.బడుగు, బలహీన వర్గాలకు ప్రయోజనం కలిగేలా జాతీయ విద్యా విధానాన్ని విస్తరిం చాలనే లక్ష్యంతో 1986లో రాజీవ్ గాంధీ దేశంలో జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించారు.గ్రామీణాభివృద్ధికిప్రాధాన్యమిస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకు న్నారు. దేశ నిర్మాణంలో యువతను భాగస్వాములుగా మార్చాలనే ఉన్నతమైన ఆశ యంతో ఈ చట్ట సవరణ ద్వారా ఓటు వేసే కనీస వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు.దీంతో దేశ రాజకీయాల్లో యువత ప్రాధాన్యం పెరగడమే కాకుండా వారు తమ ఆశయాలకు అనుగుణంగా ప్రజాప్రతి నిధులను ఎన్నుకునే అవకాశాలు ఏర్పడ్డాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,రాష్ట్ర మైనార్టీ విభాగంఉపాధ్యక్షులుడాక్టర్ ఎస్‌కే.బాషా,నిమ్మనపల్లి మాజీ మండల అధ్యక్షులు పి.ముబారక్ ఖాన్,రామ సముద్రం మాజీ మండల అధ్యక్షులు ఖాదర్ బాషా, నిమ్మనపల్లి మండలం బీసీ మాజీ అధ్యక్షులు ఆర్.నాగరాజు, మదనపల్లె పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్,మదనపల్లె పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,ఖాసిం వలి,శరత్ కుమార్ రెడ్డి,ద్వారకనాథ్ రెడ్డి,షాజహాన్ బాషా,రవీంద్ర,అల్లాబక్షులు పాల్గొన్నారు.

# యోగ పై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగ పై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నెల రోజులపాటు యోగాపై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ11వ యోగా దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమంలో పాల్గొంటారని దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరవ్వడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రివర్యులు విజన్ 2047 లో పేర్కొన్న విధంగా ఆరోగ్య ఆంధ్రను నిర్మించడానికి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో యోగ రోడ్డు లను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలనుగుర్తించిఅక్కడయోగ కార్యక్రమాల నిర్వహణను చూడాలని జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ ప్రజలందరూ రిజిస్ట్రేషన్‌చేసుకునేవిధంగాచర్యలు తీసుకోవాలని సిపిఓని, డీఆర్డీఏ పీడిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య అధ్యాపకుడికి అన్నామలై యూనివర్శిటీ డాక్టరేట్

## – అభినందించిన కళాశాల యాజమాన్యం,అధ్యాపకులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న ఎం.వీరేష్ బాబుకు చిదంబరంలోని అన్నామలై విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ ఫ్యాకల్టీ,కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం డాక్టరోల్ డిగ్రీ (పిహెచ్‌డి) ప్రదానం చేసింది.ఈ థీసిస్ డిసర్టేషన్ మే 19,2025న జరిగిందని,ఇది అతని విశిష్ట విద్యాప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.డాక్టర్ వీరేష్ బాబు పరిశోధన పని ఆరోగ్య సంరక్షణ మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ఖండనకు ఒక ముఖ్యమైన సహకారం. ఎంబెడెడ్ ఐఓటీతో రోగి పునరావాసం కోసం రూపొందించిన స్మార్ట్ హెల్త్‌కేర్ మానిటరింగ్ సిస్టమ్ అనే అతని థీసిస్,ముఖ్యంగా శస్త్రచికిత్స అనంతర దీర్ఘకాలిక సంరక్షణ వాతావరణాలలో ప్రభావవం తమైన రోగి పునరావాసం కోసం సాంకేతికత ఆధారిత పరిష్కారాల సామర్థ్యాన్ని అన్వేషి స్తుంద న్నారు.అన్నామలై విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ డాక్టర్ వి.రమ్య మార్గదర్శకత్వంలో డాక్టర్ వీరేష్ బాబు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పరికరాలను ఉపయోగించి ఒక స్మార్ట్ హెల్త్‌కేర్ మానిటరింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేశారు.ఇది పునరావాసం సమయంలో రోగి ఆరోగ్య పారామితులను ట్రాక్ చేయడానికి మరియు విశ్లేషించడానికి సహాయపడుతుంది.ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అధ్యాపకులు పరిపాలనా విభాగం డాక్టర్ వీరేష్ బాబు సాధించిన విజయానికి ప్రగాఢ ప్రశంసలు మరియు గర్వం వ్యక్తం చేశారు.పరిశోధన పట్ల ఆయనకున్న అంకితభావం,బోధన పట్ల ఆయనకున్న మక్కువ,ఆయనను విద్యార్థులు మరియు సహెూద్యోగులలో గౌరవనీయ వ్యక్తిగా మార్చాయన్నారు.కళాశాలలో నిర్వ హించిన ప్రత్యేకసన్మాన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి, అధ్యక్షుడు ఎం.నాగమల్ల రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు,డాక్టర్ వీరేష్ బాబును అభినందించారు.ఇది మా సంస్థకు గర్వకారణమైన క్షణం.స్మార్ట్ హెల్త్‌కేర్ సిస్టమ్స్‌లో డాక్టర్ వీరేష్ బాబు పరిశోధన టెక్నాలజీ నిజంగా జీవితాలను ఎలా మార్చగలదో చూపిస్తుందన్నారు.విద్యా నైపుణ్యం పట్ల ఆయన నిబద్ధత మన మొత్తం సమాజానికిఒకప్రేరణ అన్నారు.ఈ డాక్టోరల్ విజయం కేవలం వ్యక్తిగత విజయగాథ మాత్రమే కాదు,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని కంప్యూటర్ సైన్స్ వఇంజనీరింగ్ విభాగానికి ఒక మైలురాయి కూడా. పరిశోధన ఆధారిత విద్యపై కళాశాల పెరుగుతున్న దృష్టిని మరియు డిజిటల్ ఇండియా ఆయుష్మాన్ భారత్ వంటి జాతీయ లక్ష్యాలతో దాని సమన్వయాన్ని ఇది వివరిస్తుంది.డాక్టర్ వీరేష్ బాబు సహకారం భవిష్యత్ పరిశోధకులకు ప్రేరణనిస్తుంది ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును కలిగించే ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్టులను కొనసాగించడానికి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని స్పష్టం చేశారు.

# అక్రమ కేసులు బనాయించడం మంచిది కాదు

## – పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**కలకడ,మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి కలకడ పట్టణం నందు కలకడ సర్పంచ్ ప్యారిజాన్ కుమారుడు వైఎస్సార్సీపీ రాజంపేట పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి షావత్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా నాయకులు పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు మంచిది కాదన్నారు వైకాపా నాయకులకు కార్యకర్తలకు ఏ సమస్యలు వచ్చిన నిత్యం అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.కలకడ పట్టణం లోని వైకాపా నాయకులను మరియు కార్యకర్తలను కలుసు కున్నారు.

# 28న సిద్దవటం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 28వ తేదీన జరుగునని ఎంపీడీఓ ఫణి రాజకుమారి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ సిద్దవటం మండల సర్వసభ్య సమావేశం 28వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంపిడీఓ కార్యాలయ సభా భవనంలో, మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం, ప్రజా పంపిణీ– రెవెన్యూ కార్యక్రమాలు, విద్యుత్, పేదరిక నిర్మూలన, పొదుపు మరియు మహిళా సాధికారతపై సమీక్ష, విద్యాభివృద్ధిపై సమీక్ష, వ్యవసాయం, ఉద్యానవన శాఖ పంట నష్టం, అకాల వర్షాలు, మహిళా శిశు సంరక్షణ మరియు పౌష్టికాహారం, పశువైద్యం, గ్రామీణ సంరక్షణా కేంద్రం, వైద్య ఆరోగ్యం అంటు వ్యాధులపై సమీక్ష, తాగునీరు, పారిశుధ్యము, మండలాధ్యక్షులు వారి అనుమతితో ఇతర అంశాపై చర్చ జరుగుతుంది అన్నారు. కావున మండల సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అలాగే మండలంలోని అన్నీ శాఖలకు సంబంధించి అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

# ప్రస్తుత వ్యవస్థని కొనసాగించాలన్న వీఆర్వోలు



**కలకడ,మేజర్‌న్యూస్ :** ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 4 తేదీ 17 5 2025 ప్రకారం వీఆర్వో పోస్టులను హేతుబద్ధీకరణ చేస్తూ క్లస్టర్ వ్యవస్థను తీసుకువచ్చింది.క్లస్టర్‌వ్యవస్థలో రెండు నుంచి నాలుగు గ్రామాలు కలవు గ్రామాల విస్తీర్ణం దాదాపు 8 వేల ఎకరాలు ఉండును. దానివలనవిఆర్వోలుఅధికఒత్తిడి ఉంటుంది జీఎన్డిఇ–2వీఆర్వోకుకూడా డిడిఓగా తహశీల్దారుకి మార్చవలసిందిగా కోరుచు న్నాము. ప్రజలకు కూడా రెవెన్యూ సేవలు కూడాఆలస్యమైఇబ్బందులుఇబ్బంది పడతా రు కావున క్లస్టర్‌వ్యవస్థలేకుండాప్రస్తుతంఉన్న విధా నాన్నే కొనసాగించాల్సిందిగా కోరుచున్నాము.

# ఐచర్ వాహనం ఢీకొని మహిళ మృతి..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని వేపూరి కోట క్రాస్ వద్ద బుధవారం సాయంత్రం దేవలచెరువుకు చెందిన షమీవుల్లా తన భార్య అమ్మాజాన్ (25) కుమార్తె 6 నెలల పాపతో కలిసి మదనపల్లి నుండి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా మదనపల్లి వైపు నుండి కదిరి వైపు టమోటా లోడుతో వెళుతున్న ఐచర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఘటనా స్థలంలోని అమ్మాజాన్ మృతి చెందింది.షమీవుల్లా తన కుమార్తె గాయలు కాగా స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ములకలచెరువు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.





విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664